# ప్రణాళికతో చదువు.. ఉత్తమ మార్కులు సులువు



- లక్ష్యం అలక్ష్యం కావొద్దని భావించే ప్రతి విద్యార్థి తన భావి జీవితానికి తొలి అడుగు అయిన పదో తరగతి బోర్డు పరీక్షల్లో ఉత్తమ మార్కులు, ఫలితాలు సాధించాలనే తపన పడటం సహజం.
- ప్రశ్నపత్ర స్వభావం, ప్రజంటేషన్‌పై అనుభవం గడించినప్పటికి ఆత్మ విశ్వాసంతో ఒత్తిడిని అధిగమించి మంచి మార్కులు సాధించడానికి సూచిస్తున్న మెళకువలు ఎంతోకొంత దోహదపడతాయి.

**క్రమపద్ధతిలో సన్నద్ధం కావడం**

- పరీక్షల సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ, గత పరీక్షల ప్రశ్న పత్రాలను అభ్యాసం చేయాలి.
- వీలైనన్నీ నమూనా ప్రశ్నపత్రాలను సాధన చేయాలి. గతంలో చదివిన పాఠ్యాంశాల్లో అండర్‌లైన్ చేసుకున్న ముఖ్య భావనలపై దృష్టి పెట్టాలి.
- తరగతి నోట్స్, గ్రాఫ్‌లు, పట్టికలు, విశ్లేషణలను, పటాలు గీయడం, పటాలపై వచ్చే ప్రశ్నలు, పటాల్లో ప్రాంతాలు, ప్రదేశాలు, దేశాలు, ముఖ్య నగరాల వంటి అంశాలను పునశ్చరణ చేసుకుంటూ సాధన చేయాలి.
- హడావిడిగా నూతన భావనలు, అదనపు సమాచారం అభ్యాసం చేయడం వెతుకులాటకు దూరంగా ఉండాలి.
- పాఠ్యాంశాల వారీగా ముఖ్య భావనతో కూడిన మైండ్‌మ్యాప్‌లు పరిశీలించి, ప్రశ్నించడానికి అవకాశం ఉన్న వాటిని పునశ్చరణ చేసుకోవాలి.
- కొన్ని భావనలను సంక్షిప్త సంకేతాల రూపంలో గుర్తు పెట్టుకోవాలి. ఉదాహరణకు భారతదేశ భౌగోళిక స్వరూపాలను కోస్టల్ ప్లెయిన్స్, హిమాలయాస్, ఐలాండ్స్ డిజర్ట్, ఇండోగంగటిక్ ప్లెయిన్స్ (CHIDIP), పెనిన్సులర్ ప్లాట్యూ రూపంలో గుర్తుపెట్టుకున్నట్లయితే పరీక్షల్లో సులభంగా జవాబులు రాయడానికి అవకాశం ఉంటుంది.
- అన్ని భావనలు అర్థవంతంగా, జ్ఞప్తికి ఉంచుకొనేలా ఉండకపోవచ్చు. పాఠ్యాంశాల్లో ఉన్న ప్రధాన/కీలక భావనలను పరిశీలించి పునశ్చరణ చేసుకోవాలి.
- ప్రపంచ యుద్ధాలకు దారి తీసిన కారణాలను సబ్ హెడింగ్ పదాల్లోని మొదటి అక్షరాలను సంక్షిప్తంగా ఎ, బి, ఏ, ఐ, ఎం, ఎస్ సంకేతాలుగా అగ్రెసివ్ నేషనలిజం, బాల్కన్ పాలిటిక్స్, ఇంపీరియలిజం, ఇమీడియట్ కాజ్, మిలిటరి జం, సీక్రెట్ అలయన్స్‌గా పునశ్చరణ చేసుకుంటూ చదవాలి.
- మరొక ఉదాహరణను పరిశీలిస్తే మానవాభివృద్ధి ని అంచనా వేయడానికి ఆదాయలతో పాటు ఇతర ప్రామాణికాలు ఏవో గుర్తుంచుకోవడానికి నిల్‌హెల్ సంకేతాలతో నేషనల్ ఇన్‌కమ్, ఇన్‌ఫాంట్ మొర్టాలిటీ, నెట్ అటెండెన్స్, హెల్త్, ఎడ్యుకేషన్, లిటరసీ గాను, ఐక్యరాజ్య సమితిలో వీటో అధికారం ఉన్న దేశాలను ఎ, బి, సి, ఎఫ్, ఆర్– అమెరికా, బ్రిటన్, చైనా, ఫ్రాన్స్, రష్యా అని గుర్తుంచుకోవడం ద్వారా పరీక్షల్లో సులువుగా రాయవచ్చు.
- పరిశీలించి, విశ్లేషణతో సులువుగా రాయడానికి అవకాశం ఉన్న పట్టికలు, బార్‌గ్రాఫ్‌లు, రేఖాచిత్రాలు, పై గ్రాఫ్‌లు మార్కుల సాధనలో కీలక పాత్ర పోషిస్తాయి.
- వీటిని నిశితంగా పరిశీలనతో విశ్లేషణ సామర్థ్యాన్ని పాఠ్యాంశాలు, అభ్యాస దీపికలు, స్టడీ మెటీరియల్‌తో సరిచూసుకొని తప్పులను సవరించుకోవాలి.
- ఉష్ణోగ్రత, వర్షపాతాన్ని తెలిపే క్లైమెగ్రాఫ్‌లు, జనాభా పెరుగుదల, లింగ నిష్పత్తి, బార్‌గ్రాఫ్‌లు ఫెర్టిలిటీ రేటు రేఖాచిత్రం, ఆహారోత్పత్తి దిగుబడి రేఖా చిత్రాలు, ఆయుధ పోటీ, భారత రాజ్యాంగ సవరణలు బార్‌గ్రాఫ్‌లు, 1952, 1962 ఎన్నికల్లో వివిధ రాజకీయ పార్టీలు గెలుచుకున్న స్థానాలు, 'పై' డయాగ్రామ్ స్టడీ మెటీరియల్ సాయంతో అభ్యాసం, పునశ్చరణ చేసుకోవాలి.
- నిశిత పరిశీలన వల్ల గుర్తు పెట్టుకొని తక్కువ సమయంలో మంచి మార్కులు సాధించడానికి పట నైపుణ్యాలు దోహదపడతాయి.
- తెలంగాణ, భారతదేశ పటాలను గీయడం '6వ తరగతి నుంచే అట్లాస్‌లో ఉంది.
- పటాల అధ్యయనం ద్వారా ప్రశ్నలకు సమాధానాలు రాయడం, పటాల్లో నగరాలు, ప్రదేశాలు, భౌగోళిక స్వరూపాలు, రాష్ట్రాలు, దేశాలను భారతదేశ, ప్రపంచ పటాల్లో గుర్తించడం ప్రాక్టీస్ చేసుకోవాలి.
- భారతదేశ పటంలో భౌగోళిక స్వరూపాలు, నదులు, నగరాల సాధనపై దృష్టి పెట్టాలి.
- ప్రపంచ పటంలో యూరప్ దేశాలు, ప్రపంచ యుద్ధాల్లో పాల్గొన్న దేశాలు, అంతర్జాతీయ సంస్థలైన ఐక్యరాజ్య సమితి, అనుబంధ సంస్థల ప్రధాన కార్యాలయాలు, ఈమధ్య కాలంలో యుద్ధాలతో తలపడుతున్న దేశాలు, వీటో అధికారం ఉన్న దేశాలు, ప్రధాన జల భాగాలు ప్రాక్టీసు చేయాలి.
- తెలంగాణ పటం గీయడంతో పాటు, రాష్ట్ర రాజధాని, జిల్లాలను గుర్తించడం సాధన చేయాలి.
- వ్యాఖ్యానించడానికి అనుకూలమైన పేరాగ్రాఫ్‌లను ఈ వరకు గుర్తించి, ప్రాక్టీసు చేసి ఉన్న వాటిని మరోసారి పరిశీలిస్తూ, సమాధానాలు పునశ్చరణ చేసుకోవాలి.
- మార్కుల సాధనలో ముఖ్యంగా ప్రశంస–సున్నితత్వం పెంపొందించే ప్రశ్నలను పరిశీలించాలి.
- పర్యావరణ పరిరక్షణ ఆవశ్యకత, సేంద్రీయ సాగు ప్రయోజనాలు, ఓటు హక్కు ప్రాధాన్యత, నీటి పొదుపు ఆవశ్యకత, బాలికల విద్య, జనాభా నియంత్రణ, యుద్ధాల నివారణ, శాంతి స్థాపన, ఆహార భద్రత వంటి అంశాలపై నినాదాలు, వలస నివారణ, ప్రజాపంపిణీ వ్యవస్థ, సరకు పంపిణీ, ఎన్నికల్లో అక్రమాల నివారణ వంటి అంశాలపై అధికారులకు, పత్రికలు లేఖలు రాయడం, పాఠ్యాంశాల్లో చర్చించిన త్యాగధనులైన గాంధీ, సర్దార్ పటేల్, సుభాష్ చంద్రబోస్ వంటి మహా నాయకుల్లో నచ్చిన అంశాలు, గతంలో తరగతి గదిలో చర్చించి, ఇంటి పనిలో రాసిన వాటిని పునఃపరిశీలన చేసుకోవాలి.
- అన్ని పాఠాల్లో నినాదాలు, కరపత్రాలు, లేఖలు, మహనీయులు చేసిన కృషి వంటి వాటిని గుర్తించాలి.
- చదివిన అంశాలను మననం చేసుకోవడమే గాక మిత్రులతో చర్చించడం వల్ల జ్ఞాపకం పెంపొందించుకోవచ్చు.

## పదో తరగతి
## సాంఘిక శాస్త్రం ప్రత్యేకం

### 24 పేజీల బుక్‌లెట్..

- సంవత్సరమంతా కష్టపడి సాధన చేసిన విషయ పరిజ్ఞానాన్ని మూడు గంటల్లో అడిగిన ప్రశ్నలకు సరైన సమాధానాలు రాయడం సులువైన విషయం కాదు.
- లక్ష్య సాధనలో ఒక్క మార్కు భవిత గమనాన్ని మార్చేయవచ్చు. అందుకే ప్రతి నిమిషం ప్రతి మార్కు విలువను గుర్తించాలి.
- ప్రశ్నపత్రం చేతికందగానే ప్రశ్నలను ఒకటికి నాలుగుసార్లు అవగాహనతో చదవాలి.
- ప్రశ్నలకు తను రాయబోయే సమాధానాలను మనోఫలకంపై ముద్రించుకోవాలి.
- గతంలో సంకేతాలు, సంక్షిప్త రూపంలో ఉన్న భావనలను పునశ్చరణ చేసుకోవాలి. ఈసారి జవాబు పత్రం 24 పేజీల బుక్‌లెట్‌గా ఇస్తారు. అదనపు పత్రాలకు అవకాశం లేదు.
- విద్యార్థులు రాసే జవాబులకు ఈ బుక్‌లెట్ సరిపోతుంది. జవాబు పత్రం మొదటి పేజీ నుంచి చివరి వరకు చక్కని చేతిరాతను కనబరచాలి. చేతిరాతకు మార్కుల సాధనకు సంబంధం ఉంటుందనే విషయాన్ని విస్మరించకూడదు.
- ప్రశ్నపత్రం పార్ట్–(ఎ) మూడు సెక్షన్‌లలో 2 మార్కులు, 4 మార్కులు, 6 మార్కులతో, పార్ట్–(బి) 1 మార్కుతో 20 లక్ష్యాత్మక ప్రశ్నలు ఇస్తారు. 2 మార్కుల ప్రశ్నలకు మూడు నుంచి నాలుగు వాక్యాల్లో, 4 మార్కుల ప్రశ్నకు ఐదు నుంచి ఆరు వాక్యాల్లో, 6 మార్కుల ప్రశ్నకు ఎనిమిది నుంచి 10 వాక్యాల్లో సమాధానాలు రాయాలి.
- వాక్య పరిమితిని పాటించి తప్పని పరిస్థితుల్లో వాక్యాలు రాయడంలో వివరణతో స్వేచ్ఛగా రాయవచ్చు.
- ముందుగా జవాబు రాసే ప్రశ్న సంఖ్య మార్జిన్‌కు ఎడమవైపు వేసి బాగా తెలిసిన దానితో రాయడం ప్రారంభించాలి.
- రెండు మార్కుల జవాబులు కొన్ని ప్రశ్నలకు రెండు వాక్యాల్లోనే పూర్తి కావచ్చు. ప్రశ్న స్వభావం ఆధారంగా తన వద్దనున్న సమాధానాన్ని తగ్గించి, సంక్షిప్తంగా రాయాల్సి ఉంటుంది.
- ఇదే సెక్షన్‌లో తెలంగాణ/భారతదేశ పటం గీసి ఏదైనా ఒక అంశాన్ని గుర్తించమనవచ్చు. ఈమధ్య కాలంలో తెలంగాణ పటం గీసి జిల్లా/ప్రాధాన్యత గల ప్రాంతాన్ని గుర్తించమని అడుగుతున్నారు.
- నినాదాలు, గొప్ప వ్యక్తుల్లో నచ్చిన అంశాలపై ప్రశ్న అడగవచ్చు. రెండు మార్కుల ప్రశ్నలో పట్టిక ఇచ్చి దానిపై రెండు ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వమని అడగవచ్చు. పట్టిక దేనికి సంబంధించిందని, పట్టికలోని అంశాలను పరీక్షించేదిగా మరొక ప్రశ్న ఉంటుంది. సరిగ్గా రాయగలిగితే రెండు మార్కులు సొంతం అయినట్లే.
- ఇక 4 మార్కుల ప్రశ్నల్లో పట్టిక తేదీ గ్రాఫ్ ఇచ్చి విశ్లేషణ చేయమని అడగవచ్చు. సమాధానంలో ఆ పట్టిక ఏ అంశాన్ని తెలుపుతుందో ప్రారంభ పరిచయ వాక్యాలు రాయాలి.
- ఆ తర్వాత పాయింట్ల వారీగా పట్టిక అంశాలను విశ్లేషణాత్మకంగా రాయాలి. ఇదే సెక్షన్‌లో నాలుగు మార్కులతో పేరాగ్రాఫ్ ఇచ్చి వ్యాఖ్యానించమనే ప్రశ్నకు సమాధానాన్ని పేరాగ్రాఫ్ ఏ విషయాన్ని తెలుపుతుందో సొంత వాక్యాల్లో ఒక పేరాగ్రాఫ్, దీనిపై తన అభిప్రాయాన్ని సమకాలీన, సామాజిక అంశాలను జోడిస్తూ ఉదాహరణలతో రాయాల్సి ఉంటుంది.
- పటంపై గుర్తించడంలో భారతదేశ పటంలో 4 అంశాలను గుర్తించమంటారు. మూడు అంశాలు నేరుగా అడుగగా 1 పరోక్షంగా అడుగుతారు. ఉదా: ఇచ్చిన భారతదేశ పటంలో 1. థార్ ఎడారి, 2. గోదావరి నది, 3. దొడబెట్ట, 4. సేంద్రీయ వ్యవసాయానికి మారిన మొదటి రాష్ట్రం. ఇక్కడ ఎక్కువగా భారతదేశ పటం ఇస్తుండగా, 6 మార్కుల్లో ప్రపంచ పటం అడగటం గమనించవచ్చు.
- 6 మార్కుల ప్రశ్నల్లో 6 ప్రశ్నలకు 4 ప్రశ్నలకు మాత్రమే సమాధానాలు 8–10 వాక్యాల్లో రాయమంటారు. ఇందులో ముఖ్య భావనలు/విషయ పరిజ్ఞానం వివరణలతో ఒక ప్రశ్న, పేరాగ్రాఫ్ ఇచ్చి వ్యాఖ్యానించడంపై ఒక ప్రశ్న, గ్రాఫ్, పట్టిక, పై డయాగ్రామ్ విశ్లేషణపై ఒక ప్రశ్నస్థాయి అభిప్రాయాన్ని, సూచనలు చేస్తూ వ్యక్తం చేసే సామాజిక సమకాలీన అంశంపై ప్రశ్నించడం చూడవచ్చు.
- ప్రపంచ పటంలో 6 అంశాలను గుర్తించడంలో ఒక్కోదాన్ని పరోక్షంగా అడగవచ్చు. జవాబు పత్రంలో ఒక పేజీలో 16 నుంచి 18 వాక్యాలు పదాల మధ్య వాక్యాల మధ్య దూరాలను క్రమపద్ధతిలో రాయడం వల్ల ఎగ్జామినర్‌కు మూల్యాంకనం చేయడానికి మార్కుల కేటాయింపులో అవరోధం ఉండదు.
- పటాల్లో గుర్తించడం: పటంలో వివిధ భౌగోళిక అంశాలను గుర్తించడానికి సంకేతాలను జ్ఞప్తికి తెచ్చుకొని పటంలో వేయాలి. ఉదా: నదులు, పర్వతాలను చిత్రించడంలో, గుర్తులు చిత్రించడం వల్ల మార్కులు వస్తాయి.
- ఏదైనా ప్రధాన నగరాన్ని చిన్న వృత్తం వేయడం ద్వారా చూపాలి. ఏదైనా రాష్ట్రాన్ని/దేశాన్ని గుర్తించమంటే ఆ ప్రాంతంలో రాష్ట్రం పేరు/దేశం పేరు రాస్తారు. ఆ ప్రాంతం/దేశం సరిహద్దును గుర్తించాలి.
- వ్యాసరూప ప్రశ్నలు: 6 మార్కుల సమాధానం రాసేటప్పుడు విషయావగాహన ప్రశ్నలకు వాక్య పరిమితి దృష్టిలో ముఖ్య భావనలకు ప్రాధాన్యతనిస్తూ రాయాలి.
- ఇలాంటి ప్రశ్నలకు జవాబులు ముందుగా ప్రశ్నించిన విధానంలో పరిచయం/ఉపోద్ఘాతం రాయాలి. ఆ తర్వాత కీలకాంశాలు రాయాలి. అనంతరం సూచనలు, స్వీయ అభిప్రాయంతో ముగించాలి.
- ప్రశ్నించిన విధానం ఆధారంగా పేరాగ్రాఫ్‌లో రాయాలా? పాయింట్ల వారీగా రాయాలా? సబ్‌హెడింగ్స్‌తో రాయాలా? పట్టిక గీసి రాయాలా? అనేది ప్రశ్న స్వభావాన్ని బట్టి నిర్ణయించుకోవాలి.
- కొన్ని ప్రశ్నల తీరు వేర్వేరుగా అడిగినప్పటికి సమాధానం కొద్ది మార్కులతో రాయవచ్చు. ఉదా: భారతదేశ అభివృద్ధిలో హిమాలయాలు కీలక పాత్ర పోషిస్తాయని ఎలా చెప్పగలవు? అదే జవాబు వాక్య ప్రశ్న భారతదేశ అభివృద్ధిపై హిమాలయాల ప్రభావాన్ని వివరించండి?
- ఇంకా హిమాలయాలు భారతదేశానికి గొప్ప వరం. వ్యాఖ్యానించండి?
- పట్టిక రూపంలో జవాబులు రాసే ప్రశ్నలు కూడా వేరుగా ఉన్నప్పటికి జవాబు ఒకేలా రాసే ప్రశ్నలను చూద్దాం. ఉపాధి కల్పనలో వ్యవస్థీకృత, అవ్యవస్థీకృత రంగాల మధ్య భేదాలు ఏమిటి? అవ్యవస్థీకృత రంగం కంటే వ్యవస్థీకృత రంగం గొప్పదని ఎలా చెప్పగలరు?, 6 మార్కుల ప్రశ్న కాబట్టి జవాబు మూడు రూపాల్లో రాయాలి.
- ఒకటి ప్రారంభం/ఉపోద్ఘాతంతో ఒక పేరా రెండోది పట్టిక మూడోది స్వీయ అభిప్రాయ, సూచనలు ముగింపుగా రాస్తే మంచి మార్కులు రావడానికి అవకాశం ఉంది.
- ఇక గ్రాఫ్, పట్టిక, 'పై' డయాగ్రామ్ జవాబులు మూడు పేరాగ్రాఫ్‌లలో ప్రారంభ వాక్యాలు.. రెండోది విశ్లేషణ పాయింట్ల వారీగా.. మూడోది స్వీయ అభిప్రాయంతో సమస్యల నివారణ, పర్యావసనాలు, ఫలితాలు, ముగింపు రాయడం వల్ల సులభంగా ఎగ్జామినర్‌కు మార్కుల కేటాయించడంలో సులువుగా ఉంటుంది.




**పార్ట్ బి:** మంచి మార్కులు సాధించాలంటే విషయావగాహనపై ముఖ్య భావనలను పాఠ్యాంశాల వారీగా అండర్‌లైన్ చేసుకున్నవి పునశ్చరణ చేసుకోవాలి.

- ఇందులో ఒకటి లేదా రెండు ప్రశ్నలు వర్తమాన వ్యవహారాలు, వ్యక్తులపై ప్రశ్నించే అవకాశం ఉంది. రాజ్యాంగబద్ధ పదవుల్లో ఉన్న ప్రముఖులు, ప్రభుత్వాధినేతలు ఎవరో అడగవచ్చు.
- ప్రశ్నల స్వభావాన్ని పరిశీలిస్తే కిందివాటిలో సంబంధం లేని అంశాన్ని గుర్తించండి, తప్పుగా ఇచ్చిన జతను గుర్తించండి, తప్పుగా ఇచ్చిన స్టేట్‌మెంట్ తెలపండి, సరైన జతను ఎంచుకోండి. సరైన వాక్యాలను పేర్కొనండి, ఇచ్చిన వాటిని కాలక్రమంగా అమర్చండి, సరైన జవాబును గుర్తించండి.. వంటి ప్రశ్నలు ఇచ్చే అవకాశం ఉంది.
- సంవత్సరాల ప్రాముఖ్యతపై ప్రశ్నలు వచ్చే అవకాశాలు తక్కువ. బ్రాకెట్లలో జవాబులు గుర్తించడానికి ఆంగ్ల క్యాపిటల్ అక్షరాలతో సూచించాలి. వీలైనంత వరకు కొట్టివేతలు, దిద్దుబాట్లు లేకుండా చూడాలి.
- తప్పు అని భావించిన జవాబుపై (క్రాస్ మార్క్ 'X') చేసి పక్కన సరైన జవాబును సూచించాలి.
- విద్యార్థుల జీవితంలో పదో తరగతి తొలి సోపానం. ఎలాగైనా ఉత్తమ ఫలితాలు, మార్కులు సాధించాలనే తపనతో పుస్తకాలతో కుస్తీపట్టీ ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయడానికి తల్లిదండ్రులు అందించే ప్రోత్సాహం విద్యార్థుల విజయానికి దోహదపడుతుంది. ఈ వాక్య సంయమనం నుంచి పరీక్ష ఫలితాల్లో గ్రేడింగ్ విధానం రద్దు చేసి సాధించిన మార్కులతో పరీక్ష ఫలితాలు ప్రకటిస్తారు.

డాక్టర్. రాచర్ల గణపతి
పాఠ్యపుస్తక రచయిత &
విషయ నిపుణులు
హనుమకొండ
9963221590



విద్య, ఉద్యోగ సమాచారం

### సీఆర్ఆర్ఐలో...

**సీఎస్ఐఆర్- సెంట్రల్ రోడ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (సీఆర్ఆర్ఐ)లో కింది పోస్టులు భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- మొత్తం ఖాళీలు: 209
- పోస్టులు: జూనియర్ సెక్రటేరియట్ అసిస్టెంట్, జూనియర్ స్టెనోగ్రాఫర్
- అర్హతలు, ఎంపిక తదితరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: ఏప్రిల్ 21
- వెబ్‌సైట్: https://crridom.gov.in

### సీఎస్ఎంసీఆర్ఐలో...

**సీఎస్ఐఆర్-సెంట్రల్ సాల్ట్ & మెరైన్ కెమికల్స్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (సీఎస్ఎంసీఆర్ఐ)లో కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- మొత్తం ఖాళీలు: 15
- పోస్టులు: సెక్యూరిటీ ఆఫీసర్, జూనియర్ హిందీ ట్రాన్స్‌లేటర్, జూనియర్ సెక్రటేరియట్ అసిస్టెంట్
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: మార్చి 31
- వెబ్‌సైట్: www.csmcri.res.in

### గతి శక్తి విశ్వవిద్యాలయంలో..

**గతి శక్తి విశ్వవిద్యాలయంలో కింది ఫ్యాకల్టీ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- మొత్తం ఖాళీలు: 21
- పోస్టులు: ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్
- విభాగాలు: సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్, సీఎస్ఈ, మేనేజ్‌మెంట్, ఏవియేషన్
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: ఏప్రిల్ 30
- వెబ్‌సైట్: https://gsv.ac.in/careers

**పోటీ పరీక్షల ప్రత్యేకం**

- గ్రూప్స్–డి, హైకోర్ట్ : కరెంట్ అఫైర్స్, ఎం.బీ.ఏ స్పెషల్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

# ఐపీసీలోని ఏ సెక్షన్ ప్రకారం ఆత్మహత్యా ప్రయత్నం నేరం?

**గ్రూప్స్, గ్రూప్ -డి ప్రత్యేకం**

**పాలిటీ**

### మార్చి 18 తరువాయి

**94. కింది అంశాల్లో సరైన జవాబును గుర్తించండి.**
ఎ. ప్రభుత్వ ఉద్యోగులు సమ్మె చేయడాన్ని వారి ప్రాథమిక హక్కుగా పరిగణించవచ్చని సుప్రీంకోర్టు పేర్కొంది
బి. బంద్‌లు రాజ్యాంగ విరుద్ధమని సుప్రీంకోర్టు ప్రకటించింది
సి. ఆటవిక జాతులు నివసించే ప్రాంతాల్లో నాగరికుల సంచార స్వేచ్ఛపై పరిమితులు విధించవచ్చు
డి. 1990లో బీజేపీ నేత ఎల్‌కే అద్వానీ చేపట్టిన రథయాత్రను బీహార్‌లోని లాలూ ప్రసాద్‌యాదవ్ ప్రభుత్వం నిలిపివేసింది
ఎ) ఎ, బి, సి బి) ఎ, సి, డి
సి) ఎ, బి, సి, డి డి) బి, సి, డి

**95. రాజ్యాంగంలోని ఆర్టికల్ 19 (1) (ఎఫ్) ఏ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా తొలగించారు?**
ఎ) ఇందిరాగాంధీ ప్రభుత్వం – 26వ రాజ్యాంగ సవరణ చట్టం 1971
బి) ఇందిరాగాంధీ ప్రభుత్వం – 42వ రాజాజ్యంగ సవరణ చట్టం 1976
సి) మొరార్జీ దేశాయి ప్రభుత్వం – 44వ రాజ్యాంగ సవరణ చట్టం 1978
డి) రాజీవ్‌గాంధీ ప్రభుత్వం – 56వ రాజ్యాంగ సవరణ చట్టం 1987

**96. రాజ్యాంగంలోని ఆర్టికల్ 20కు సంబంధించి కింది వాటిలో సరైన జవాబును గుర్తించండి.**
ఎ. ఆర్టికల్ 20 (1) – నేరం చేయనిదే ఏ వ్యక్తిని శిక్షించరాదు
బి. ఆర్టికల్ 20 (2) – ఒక వ్యక్తిని ఒక నేరానికి ఒకసారి మాత్రమే శిక్షించాలి
సి. ఆర్టికల్ 20 (3) – ఒక వ్యక్తిని బలవంతంగా తనకు తాను వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పాలని ఒత్తిడి చేయరాదు
డి. ఆర్టికల్ 20 (4) – అరెస్ట్ చేసిన వ్యక్తిని 24 గం.ల్లో సమీప మెజిస్ట్రేట్ ముందు హాజరుపరచాలి
ఎ) ఎ, బి, సి, డి బి) ఎ, బి, సి
సి) బి, సి, డి డి) ఎ, సి, డి

**97. వ్యక్తిని శారీరకంగా, మానసికంగా హింసిస్తూ, బెదిరిస్తూ సమాచారాన్ని రాబడితే దాన్ని బలవంతపు సాక్ష్యంగా పరిగణించాలని సుప్రీంకోర్టు ఏ కేసు సందర్భంగా పేర్కొంది?**
ఎ) నందినీ సత్పతి vs పీఎల్ దానీ
బి) టీకే రంగరాజన్ vs స్టేట్ ఆఫ్ తమిళనాడు
సి) చరిత vs స్టేట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్
డి) మహర్షి అవధేష్ vs స్టేట్ ఆఫ్ ఉత్తరప్రదేశ్

**98. రాజ్యాంగంలోని ఆర్టికల్ 20 (3)ను ఉల్లంఘిస్తున్న కారణంగా ఏ కేసు సందర్భంగా సుప్రీంకోర్టు నార్కో అనాలసిస్ పరీక్షను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది?**
ఎ) కోబాడ్ గాంధీ బి) అతుల్ నాయక్
సి) సర్దార్ సజ్జన్ డి) రమేష్ థాపర్

**99. కింది అంశాల్లో సరైన జవాబును గుర్తించండి.**
ఎ. నార్కో అనాలసిస్ పరీక్షలో సోడియం పెంటథాల్, సోడియం అమైటాల్ అనే పదార్థాలను వినియోగిస్తారు
బి. ఐపీసీలోని సెక్షన్ 309 ప్రకారం ఆత్మహత్యా ప్రయత్నం నేరం
సి. వ్యక్తి స్వేచ్ఛకు, ప్రాణానికి చట్టబద్ధమైన పద్ధతిలో తప్ప, ఇతర పద్ధతుల్లో హాని తలపెట్టరాదు
డి. చట్టబద్ధమైన పద్ధతి అనే అంశాన్ని అమెరికా రాజ్యాంగం నుంచి గ్రహించారు
ఎ) ఎ, బి, సి, డి బి) ఎ, సి, డి
సి) ఎ, బి, డి డి) ఎ, బి, సి

**100. కింది అంశాల్లో సరైన జవాబును గుర్తించండి.**
ఎ. జైన మతస్థులు అనుసరించే సల్లేఖన వ్రతం బలవంతపు మరణంగా పరిగణించరాదని సుప్రీంకోర్టు 2015లో తీర్పునిచ్చింది
బి. భారతప్రభుత్వం 1977లో మేనకా గాంధీ పాస్‌పోర్ట్‌ను స్వాధీనం చేసుకుంది
సి. విదేశాలకు వెళ్లే హక్కు ఆర్టికల్ 21లో పేర్కొన్న జీవించే హక్కులో అంతర్భాగం కాదని సుప్రీంకోర్టు పేర్కొంది
డి. ఎక్స్–పోస్ట్ ఫ్యాక్టో లా అంటే కార్యానంతర శాసనాలు అని అర్థం
ఎ) ఎ, సి, డి బి) ఎ, బి, సి, డి
సి) ఎ, బి, డి డి) ఎ, బి, సి

**101. మేనకాగాంధీ VS యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులోని అంశాన్ని గుర్తించండి.**
ఎ. జీవించే హక్కు అంటే కేవలం భౌతికంగా జీవించడం మాత్రమే కాకుండా, మానవ మర్యాదలతో జీవించడం అని అర్థం
బి. రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 14, 19, 21 ఒకదానితో మరొకటి పరస్పర సంబంధం కలిగి ఉంటాయి
సి. బ్రిటన్‌లో అమల్లో ఉన్న 'డ్యూ ప్రాసెస్ ఆఫ్ లా' అనే శాసన ప్రక్రియ సుప్రీంకోర్టు పేర్కొంది
డి. భారతప్రభుత్వ నిర్ణయాన్ని సుప్రీంకోర్టు తప్పు పట్టింది
ఎ) ఎ, బి, సి బి) ఎ, బి, డి
సి) బి, సి, డి డి) ఎ, బి, సి, డి

**102. సహజన్యాయ సూత్రానికి సంబంధించి కింది వాటిలో సరైన జవాబును గుర్తించండి.**
ఎ. ఆర్టికల్ 21 ప్రకారం రూపొందించే శాసనం సహజన్యాయ సూత్రాలను ఉల్లంఘించరాదు
బి. ప్రతివ్యక్తికి విన్నవించుకునే హక్కు ఉంది
సి. ఏ ఒక్కరూ తన సొంత కేసుకు తానే జడ్జిగా ఉండరాదు
డి. అధికార వ్యవస్థ న్యాయబద్ధంగా, నిష్పక్షపాతంగా వ్యవహరించాలి
ఎ) ఎ, బి, సి, డి బి) ఎ, సి, డి
సి) ఎ, బి, డి డి) ఎ, బి, సి

**103. దేశంలో ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్యా హక్కు చట్టం ఎప్పటినుంచి అమల్లోకి వచ్చింది?**
ఎ) 2009, ఏప్రిల్ 1
బి) 2009, నవంబర్ 11
సి) 2010, జనవరి 21
డి) 2010, ఏప్రిల్ 1

**104. ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్యాహక్కుకు సంబంధించి కింది వాటిలో సరైన జవాబును గుర్తించండి.**
ఎ. ఆర్టికల్ 21(ఎ) – ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్యాహక్కును తెలియజేస్తుంది
బి. 86వ రాజ్యాంగ సవరణ చట్టం 2002 ద్వారా ఆర్టికల్ 21 (ఎ) చేర్చారు
సి. డా. మన్మోహన్ సింగ్ నేతృత్వంలో యూపీఏ ప్రభుత్వం 86వ రాజ్యాంగ సవరణ చట్టాన్ని చేసింది
డి. భారత పార్లమెంట్ ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్యాహక్కు చట్టాన్ని 2009లో రూపొందించింది
ఎ) ఎ, బి, సి బి) ఎ, బి, సి, డి
సి) ఎ, బి, డి డి) బి, సి, డి

**105. ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్యాహక్కు చట్టం 2009కి సంబంధించి కిందివాటిలో సరైన జవాబును గుర్తించండి.**
ఎ. ప్రాథమిక విద్య పూర్తయ్యేవరకు ఏ విద్యార్థిని కూడా పాఠశాల నుంచి తొలగించరాదు
బి. ప్రాథమిక విద్య అంటే 1 నుంచి 5 తరగతులు
సి. అన్ని ప్రైవేట్ విద్యాసంస్థల్లో బడుగు, బలహీన వర్గాల పిల్లలకు 25 శాతం సీట్లు కేటాయించాలి
డి. ఉపాధ్యాయ, విద్యార్థి నిష్పత్తి 1:30 గా ఉండాలి
ఎ) ఎ, సి, డి బి) ఎ, బి, సి
సి) ఎ, బి, సి, డి డి) బి, సి, డి

**106. ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్యాహక్కు చట్టం, 2009కి సంబంధించి కింది వాటిలో సరైన జవాబును గుర్తించండి.**
ఎ. అర్హతగల వారిని మాత్రమే ఉపాధ్యాయులుగా నియమించాలి
బి. ప్రాథమిక విద్య అంటే 1 – 8వ తరగతులు
సి. బాలబాలికలను శారీరకంగా, మానసికంగా హింసించరాదు
డి. 6 నుంచి 14 సంవత్సరాలు వయస్సు ఉన్న బాలలందరూ దీనికి అర్హులు
ఎ) ఎ, బి, సి బి) ఎ, సి, డి
సి) ఎ, బి, డి డి) ఎ, బి, సి, డి

**107. జాతీయోద్యమ సమయంలోనే 1911లో భారతీయులకు ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్యను అందించి, అమలు చేయాలని ఆంగ్లేయులను డిమాండ్ చేసిన భారతీయుడు ఎవరు?**
ఎ) బాలగంగాధర్ తిలక్
బి) మహాత్మాగాంధీ
సి) గోపాలకృష్ణ గోఖలే
డి) లాలా లజపతిరాయ్

**108. కింది అంశాల్లో సరైన జవాబును గుర్తించండి.**
ఎ. భారత్‌లో పౌర స్వేచ్ఛకు సంబంధించి నమోదైన మొదటి కేసు – ఏకే గోపాలన్ కేసు



బి. డ్యూ ప్రాసెస్ ఆఫ్ ది లా అనే సూత్రం అమెరికాలో అమల్లో ఉంది
సి. గోల్డెన్ ట్రయాంగిల్ ఆర్టికల్స్ లేదా గోల్డెన్ ట్రినిటీ ఆర్టికల్స్‌గా ఆర్టికల్ 14, 19, 21 పేర్కొంటారు
డి. ఏకే గోపాలన్ తమిళనాడుకు చెందిన పర్యావరణ వేత్త
ఎ) ఎ, బి, సి బి) ఎ, బి, సి, డి
సి) ఎ, సి, డి డి) బి, సి, డి

**109. కింది అంశాల్లో సరైన జవాబును గుర్తించండి.**
ఎ. ఏకే గోపాలన్ vs స్టేట్ ఆఫ్ మద్రాస్ కేసులో జస్టిస్ హెచ్‌జే కానియా నేతృత్వంలోని 6 సభ్యుల ధర్మాసనం తీర్పునిచ్చింది
బి. ఏకే గోపాలన్ కేసులో కార్యనిర్వాహక, శాసనవ్యవస్థ చర్యలు న్యాయసమీక్షకు గురైనవి
సి. ఏకే గోపాలన్ కేసులో సహజన్యాయ సూత్రాలను వర్తింపచేయలేదు
డి. ఏకే గోపాలన్ కేసులో 1950 నాటి ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టంలోని అంశాలను సుప్రీంకోర్టులో సవాల్ చేశారు
ఎ) ఎ, సి, డి బి) బి, సి, డి
సి) ఎ, బి, సి డి) ఎ, బి, సి, డి

**110. ఆర్టికల్ 21 ప్రకారం ప్రస్తుతం జీవించే హక్కుగా దేన్ని పేర్కొనవచ్చు?**
ఎ. గోప్యత హక్కు, ఆరోగ్యాన్ని పొందే హక్కు, ఏకాంతంగా ఉండే హక్కు
బి. సమాచారం పొందే హక్కు, జీవిత బీమా పొందేహక్కు
సి. కాలుష్యరహిత గాలి, నీరు పొందే హక్కు, సత్వర విచారణ పొందే హక్కు
డి. విదేశాలకు వెళ్లే హక్కు, ఉచిత న్యాయ సహాయం పొందే హక్కు
ఎ) ఎ, సి, డి బి) ఎ, బి, సి
సి) ఎ, బి, డి డి) ఎ, బి, సి, డి

**111. ఇన్‌స్టెంట్ ట్రిపుల్ తలాక్ ద్వారా ముస్లిం మతంలో భర్త భార్యకు ఇచ్చే విడాకులు చెల్లుబాటు కావని సుప్రీంకోర్టు 2017లో ఏ కేసు సందర్భంగా తీర్పునిచ్చింది?**
ఎ) సైరాభాను vs యూనియన్ ఆఫ్ ఇండియా కేసు
బి) షకీలా బేగం vs యూనియన్ ఆఫ్ ఇండియా కేసు
సి) మహ్మద్ ఖాసిం vs యూనియన్ ఆఫ్ ఇండియా కేసు
డి) పీపుల్స్ యూనియన్ ఫర్ సివిల్ లిబర్టీస్ vs యూనియన్ ఆఫ్ ఇండియా కేసు

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 76.ఎ | 77.బి | 78. డి | 79. ఎ |
| 80.సి | 81.బి | 82. డి | 83. బి |
| 84.ఎ | 85.సి | 86. బి | 87. సి |
| 88.ఎ | 89.డి | 90. బి | 91. ఎ |
| 92.బి | 94.డి | 95. సి | 96. బి |
| 97. ఎ | 98.ఎ | 99. డి | 100. సి |
| 101.బి | 102.ఎ | 103.డి | 104. సి |
| 105.ఎ | 106.డి | 107.సి | 108. ఎ |
| 109.ఎ | 110.డి | 111.ఎ | |

శైలేంద్ర రెడ్డి,
ఫ్యాకల్టీ ఏకేఆర్ స్టడీ సర్కిల్,
వికారాబాద్